ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక




## ఓట్ల లెక్కింపులో 'ఒక రౌండ్' అంటే ఏంటి?

రాజేంద్రనగర్, జూన్ 2 (ప్రభాత ఉదయం): ఓట్ల కౌంటింగ్ రోజు రౌండ్ అనే పదం పదేపదే వినిపిస్తుంది. 14 ఈవీఎంలలోని ఓట్లు లెక్కించడం పూర్తయితే ఒక రౌండ్ ముగిసింది అంటారు. గదిలో 14 ఈవీఎంలను 14 టేబుళ్లపై వేర్వేరుగా పెట్టి ఓట్లు లెక్కిస్తారు. ఒక బూత్లలోని ఓట్లన్నీ ఒక్క ఈవీఎంలోనే ఉంటాయి. కాబట్టి 14 బూత్ల ఓట్ల మొత్తాన్నీ ఒక రౌండ్‌గా పరిగణిస్తారు. నియోజకవర్గంలోని ఓట్ల సంఖ్యను బట్టి రౌండ్ల సంఖ్య ఉంటుంది. ఎక్కువ ఓట్లుంటే ఎక్కువ రౌండ్లుంటాయి.


సంపుటి: 2 | సంచిక: 53 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 3 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# మూడు జోన్లుగా తెలంగాణ

## అర్బన్, సబర్బన్, గ్రామీణ తెలంగాణ

- బానిసత్వాన్ని తెలంగాణ సమాజం అంగీకరించదు
- ప్రేమను పంచడమే తప్ప..పెత్తనాన్ని సహించదు
- తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం
- పాలకులకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలను బద్దలు కొట్టాం
- యువత ఆకాంక్షల మేరకు టిఎస్ స్థానంలో టిజిని తీసుకుని వచ్చాం
- మెగా డిఎస్సీ, ఉద్యోగా కల్పన సాకారం చేస్తున్నాం
- మద్దతు ధరలకు సకలంలో ధాన్యం కొంటున్నాం
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్, సోనియాలకు కృతజ్ఞతలు
- అందెశ్రీ జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆవిష్కరణ
- పరేడ్ మైదానంలో జెండా ఆవిష్కరించి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం): తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని.. ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని చెప్పారు. సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య ఉన్న అడ్డుగోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి పదేళ్లు అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులు అర్పించారు. ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిన ఆ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.బానిసత్వాన్ని తెలంగాణ భరించదని సీఎం

..మిగతా 2లో



## తెలంగాణ అవతరణ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని

### తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మోడీ

న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం): గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులు తెలంగాణలో కనిపిస్తాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఆమె ఎక్స్(ట్విటర్) వేదికగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ సేవల్లో రాష్ట్రం గుర్తింపు పొందిందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా రాష్ట్రపతి ముర్మ, ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి తెలంగాణ అందించిన సహకారం ప్రతి భారతీయుడికి గర్వకారణ మని తెలిపారు. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. తెలంగాణప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.. దేశాభివృద్ధికి అందించిన సహకారం మరువలేనిది.. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి తెలంగాణ ప్రత్యేకతలు.. తెలంగాణ అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం.. అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తెలంగాణ సోదర సోదరీమణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రం, దేశాభివృద్ధికి అందించిన సహకారం ప్రతి భారతీయునికి గర్వకారణం . గొప్ప చరిత్ర,విశిష్టమైన సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలు. రానున్న రోజుల్లో ఈ రాష్టాభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం..'నరేంద్ర మోదీ.



## అమరులకు సిఎం.. మంత్రుల నివాళి

### గన్‌పార్క్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు

హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తొలుత సీఎం రేవంత్‌రెడ్డి గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద అమరులకు ఘనంగా నివాళి అర్పించారు. పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతరులు కూడా పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, తుమ్మల, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమర వీరుల స్తూపానికి నివాళి అర్పించారు. అమరుల స్థూపాన్ని సర్వాంగ సుందరంగా పూలతో అలంకరించారు. మరోవైపు వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాల్లో సిఎం పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసారు.



## అమరవీరుల కలలను నెరవేర్చాలి


### ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
### శుభాకాంక్షలు తెలిపిన సోనియా గాంధీ



న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంపై సోనియా వీడియో సందేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.. తెలంగాణ అమరులకు శ్రద్ధాంజలి ఘటించిన సోనియా.. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఏర్పాటు చేశామన్నారు. పదేళ్లలో తెలంగాణ ప్రజలు నన్ను ఎంతో గౌరవించారని.. ప్రజల కల నెరవేర్చే బాధ్యత తమపై ఉందన్నారు. అమరవీరుల కలలను నెరవేర్చాలి.. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను.. రేవంత్ సర్కార్ అమలు చేస్తుందని ఆశిస్తున్నా అంటూ .. సోనియా వీడియో సందేశంలో పేర్కొన్నారు.

## కానిస్టేబుల్ కిష్టయ్య కూతురికి ఆర్థిక సాయం

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేసీఆర్..
### ఎంబీబీఎస్ చదివించిన కేసీఆర్ పీజీ కోర్సుకు కి కూడా ఆర్థిక మద్దతు
### కిష్టయ్య కుటుంబంతో కలిసి భోజనం చేసిన కేసీఆర్
### అమ్మను కష్టపెట్టకుండా చూసుకోండి
### అమరుల త్యాగాలతోనే తెలంగాణ.. కేసీఆర్ పునరుద్ఘాటన



కిష్టయ్య కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తున్న తెలంగాణ ఉద్యమ నేత ,మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్,జూన్ 2 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు.కిష్టయ్య ప్రాణత్యాగంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి నేనున్నానని ఆనాడే మాట ఇచ్చిన కేసీఆర్ ఇచ్చిన మాటను నిలుపుకుంటూ వస్తున్నారు.కిష్టయ్య మరణం నాటికి ఆయన కొడుకు కూతురు చిన్నపిల్లలు.వారి చదువుతో సహా ప్రతి కష్టకాలం లో అండగా నిలుస్తూ వచ్చారు.వారి కుటుంబానికి గుండె ధైర్యమిస్తూ వారి బాగోగులు చూసుకొంటున్న కేసీఆర్,నాడు కిష్టయ్య బిడ్డ ఎంబీబీఎస్ వైద్య విద్యకోసం అవసరమైన ఆర్థికసాయం అందించారు.నాడు

..మిగతా 2లో

## మోడీ వందరోజుల భవిష్యత్ ప్రణాళిక

### అధికారులతో సమీక్ష



న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం): కేంద్రంలో మూడోసారి అధికారం భాజపాదేనంటూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడడంతో కమలం పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ముందే చెప్పిన విధంగా వందరోజుల భవిష్యత్ ప్రణాళికపై ప్రధాని మోడీ దృష్టి సారించారు. అధికారం చేపట్టగానే చేసే ప్రాధాన్యతాంశాలపై ఉ న్నతస్థాయిలో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కన్యాకుమారిలో దాదాపు 45గంటల పాటు ధ్యానం ముగించుకున్న ప్రధాని మోదీ.. వివిధ అంశాలపై సమీక్షలతో ఆదివారం షెడ్యూల్ బిజీ బిజీగా కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశాక అమలు చేయాల్సిన 'తొలి 100 రోజుల' ప్రణాళికపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. రెమాల్ తుపాను కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో వరదల ప్రభావంపై ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ తొలుత రివ్యూ నిర్వహించనున్నారు. అనంతరం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల వల్ల అనేక రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్న మరణాలు, బాధిత కుటుంబాలకు సాయంపై సమీక్ష చేయనున్నారు. వీటితోపాటు

..మిగతా 2లో




## అరుణాచల్‌లో అధికారం నిలబెట్టుకున్న బిజెపి

### ఓటమి చెందిన మాజీ సిఎం పవన్ కుమార్ చామ్లింగ్
### సిక్కింలో క్రాంతి మోర్చాకే అధికారం

2

# స్థానిక ఎమ్మెల్సీలో బిఆర్ఎస్ విజయం

### కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై నవీన్ కుమార్ గెలుపు



మహబూబ్‌నగర్, జూన్ 2 (ప్రభాత ఉదయం): మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై భారాస అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి 109 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు సమాచారం. మార్చి 28న పోలింగ్ నిర్వహించగా.. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఉదయం 8 గంటల నుంచి మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కౌంటింగ్ నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తం 1,439 మంది ఓటర్లు ఉండగా.. 1,437 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. కౌంటింగ్ కోసం

..మిగతా 2లో

# కానిస్టేబుల్ కిష్టయ్య కూతురికి ఆర్థిక సాయం

మొదటి పేజీ తరువాయి...

ఎంబీబీఎస్ పూర్తిచేసుకున్న కిష్టయ్య బిడ్డ ప్రియాంక ఇప్పుడు పీజీ చదువుతున్నది.అందుకు మెడికల్ కాలేజీలో కట్టాల్సిన ఫీజుకోసం కావలసిన 24 లక్షల రూపాయల చెక్కును నేడు నంది నగర్ లో కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ అందించారు.అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా కొడుకు రాహుల్ చేస్తున్న ఉద్యోగం గురించి కేసీఆర్ ఆరా తీశారు.వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు.రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేస్తూ నాయిన చనిపోయినప్పుడు మీరు చిన్న పిల్లలు. కష్టకాలంలో కూడా అమ్మ మిమ్మలను ఎంతో కష్టపడి సాదుకుంది,చదివించింది.ఇప్పుడు మీరు ప్రయోజకులయ్యారు.అమ్మకు ఏ కష్టం రాకుండా చూసుకోవాలి.మీకు ఏ సమయంలో నైనా నా సహకారం ఉంటూనే ఉంటుంది.అని కేసీఆర్ వారికి భరోసా ఇస్తూ బాధ్యతలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబాన్ని ఇంటి పెద్దలా ఆదుకుంటున్న కేసీఆర్ కు కిష్టయ్య కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.కాగా%ొ%తెలంగాణ కోసం త్యాగాలు చేసిన అమరులను తమ ప్రభుత్వం లో ఆదుకున్నామని అదే స్ఫూర్తిని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని కేసీఆర్ అన్నారు.ఈ సందర్భంగా అమరుడు పోలీస్ కిష్టయ్య భార్య పద్మావతి మాట్లాడుతూ%ొ%నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరి 10 సంవత్సరాలు పూర్తి అయింది.మా నుండి పోలీస్ కిష్టయ్య(మా భర్త) దూరమై 15 సంవత్సరాలు గడిచిపోయినాయి.ఆనాడు చిన్న పిల్లలను పట్టుకొని నా తండ్రిలాంటి కేసీఆర్ సార్ దగ్గరకు వచ్చాను.మీ కుటుంబానికి నేనున్నానని ఆనాడు కేసీఆర్ మాట ఇచ్చాడు.నీవు బాధ పడకమ్మా%ొ%నీ పిల్లలను నేను చూసుకుంటా" అన్నరు.వారిచ్చిన మాట ప్రకారమే..మా పిల్లలకు మా కుటుంబానికీ అన్ని విధాలా అండగా ఉన్నారు.నా బిడ్డ మెడికల్ కాలేజి లో చదువుకు డబ్బులు ఇస్తున్నారు.6వ తరగతి నుండి ఇప్పటి వరకు అన్ని విధాలా అసరాను అందిస్తున్నారని తెలిపింది.ఈ సందర్భంగా..పోలీస్ కిష్టయ్య కొడుకు రాహుల్ మాట్లాడుతూ%ొ%మేము 6వ తరగతి లో ఉన్నప్పుడు మా నాన్న తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసి చనిపోయారు.మాకు ఊహ తెల్వని సమయంలోనే మా నాన్న చనిపోయారు."బాధపడకమ్మా నీకుటుంబానికి నేను అండగా ఉంటానని" ఆనాడు మా అమ్మకు మాట ఇచ్చారు కేసీఆర్.అప్పుడు వారు మాట ఇచ్చిన ప్రకారమే మమ్ములను చూసుకుంటున్నాడు.చెల్లెలు మెడిసిన్ చేయించారు.ఇవాళ పీజీ కోసం మళ్ళీ డబ్బులు ఇచ్చారు.మాకు అన్ని విధాలా అండగా ఉన్నారు.మమ్ములను కంటికి రెప్పలా మమ్ములను చూసుకుంటున్నాడు.మా అమ్మకు ఒక్క తండ్రి లెక్క కేసీఆర్ అన్ని విధాలా అండగా ఉన్నారు.మా నాన్న కల నెరవేరింది.కానీ మా మధ్య మా నాన్న లేకపోవడం బాధగా ఉంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి కావడం చాలా సంతోషంగా ఉంది.మా నాన్న ఉంటే ఇంకా బాగుండు అని ఉంది.."అని తన మనసులో మాట చెప్పారు.

## మోడీ వందరోజుల భవిష్యత్ ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి...




జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలపైనా ఉన్నతాధికారులతో చర్చించనున్నారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత.. మొదటి 100 రోజుల కార్యాచరణపైనా ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ మేధోమథనం జరపనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఎన్నికలకు ముందే కేంద్ర మంత్రులకు సూచించారు. వంద రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతా క్రమాన్ని రూపొందించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## స్థానిక ఎమ్మెల్సీలో బిఆర్ఎస్ విజయం

మొదటి పేజీ తరువాయి...




మొత్తం ఐదు టేబుళ్లు ఏర్పాటు చేశారు. 1437 ఓట్లలో 21 చెల్లనివిగా గుర్తించారు. మిగిలిన 1416 ఓట్లలో నవీన్‌కుమార్‌రెడ్డికి 762, మన్నె జీవన్‌రెడ్డికి 653, స్వతంత్ర అభ్యర్థికి ఒక్క ఓటు వచ్చాయి. భారాస అభ్యర్థి విజయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి శాసనసభ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.



## తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన అమరులందరికి ఘన నివాళులు

### నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్

**కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది..**

**తెలంగాణ ఉద్యమ నినాదానికి సార్ధకత తెచ్చింది**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, జూన్ 2 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట డివిజన్ లో తూము సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో, ఫతేనగర్ డివిజన్ లో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమంత్, శేఖర్ గజానంద్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొని జాతీయ జెండాలని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, సోనియా గాంధీ చిత్ర పటానికి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన వారికి నివాళులు అర్పించాలన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలను అరికట్టేందుకు తెలంగాణ బిడ్డలను రక్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలను పక్కన పెట్టి పార్లమెంట్ లో ప్రత్యేక బిల్లు పెట్టి పాస్ చేసిందని, అయితే రాష్ట్రంలో పదేండ్ల తర్వాత కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నినాదానికి సార్ధకత ఉంటుందని తెలంగాణ ప్రజలందరూ సంబర పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు డివిజన్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు

కూకట్‌పల్లి, జూన్ 2 (ప్రభాత ఉదయం) ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలమేరకు 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన పలువురు ఉద్యమకారులను కార్పొరేటర్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఘనుడు కెసిఆర్

### ఆధునిక భారతంలో మరో స్వాతంత్ర్య పోరాటం ఇది

### ఎక్స్ వేదికగా కెటిఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్ జూన్ 2 (ప్రభాత ఉదయం): దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని.. దశాబ్దం గడిచిన సందర్భమిదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా పేర్కొన్నారు. ఆధునిక భారతం కళ్లారా చూసిన మరో స్వాతంత్ర్య పోరాటం తెలంగాణ ఉద్యమం అని అభివర్ణించారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. అన్ని వర్గాలు కొట్లాడి, పోట్లాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మనది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా ఈ దశాబ్ద ప్రయాణం అనితర సాధ్యంగా సాగింది. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలను మన తెలంగాణ పదేళ్లలో చేసి చూపింది. నాడు కరవు, రాళ్లురప్పలు, కల్లోలిత తెలంగాణ.. నేడు పచ్చని, సుభిక్షమైన కోటి రతనాల వీణ. ప్రతి ఒక్కరికి తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. 60 ఏండ్ల విధ్వంస గాయాలను.. పదేండ్ల వికాసంతో మాన్పేసుకున్నామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం మరో స్వాతంత్ర్య పోరాటమని తెలిపారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలు దశాబ్దంలో అయ్యాయని వెల్లడించారు. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా దశాబ్దం గడిచిందని పేర్కొన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ కొనసాగాలని ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ ట్వీట్ చేశారు. దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్భమిది. ఆధునిక భారతం కళ్లరా చూసిన మరో స్వాతంత్ర్య పోరాటం మన తెలంగాణ ఉద్యమం. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిది. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనది. సబ్బండ వర్గాలు కొట్లాడి, పొట్లాడి మా రాష్ట్రం మాకంటూ సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మన తెలంగాణది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది అని అన్నారు.

## అందెశ్రీ గీతం రాష్ట్ర గీతంగా ఉండాలనుకున్నాం

### తెలంగాణను ప్రపంచ పటంలో నిలుపుతాం: సిఎం రేవంత్



హైదరాబాద్ జూన్ 2 (ప్రభాత ఉదయం): 'తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ఉండాలని అనుకున్నాం. ఇప్పుడు రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటిస్తున్నాం. జాతి చరిత్రకు అద్దంపట్టేదే రాష్ట్ర చిహ్నం. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది అందులోనే. సూచనలకు అనుగుణంగా నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్‌ను.. టీజీగా మార్చాం. సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలి' అని రేవంత్ అన్నారు. తెలంగాణను 3 జోన్లుగా విభజన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని తెలిపారు. త్వరితగతిన రీజినల్ రింగు రోడ్డు పూర్తిచేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బానిస సంకెళ్లను తెంచి ప్రజాపాలనను అందిస్తున్నామని సిఎం తెలిపారు. దొరల తెలంగాణను ప్రజా తెలంగాణగా మార్చామని చెప్పారు.ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా తెలంగాణ చిహ్నం ఆవిష్కరిస్తామన్నారు. మూసీ సుందరీకరణ పథకం ద్వారా వెయ్యి కోట్లతో పరివాహక ప్రాంతం ఉపాధికల్పన జోన్ గా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్థిక క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే అభివృద్ధిలో రాజీలేని కృషి చేస్తామని.. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపేలా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



## మూడు జోన్లుగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ యువత కోరుకున్నట్టుగా టీఎస్ స్థానంలో టీజీ ఏర్పాటు చేశామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి రాష్ట్రం 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్ గుర్తుచేశారు. రాష్ట సంపద పెంచడం, ఆర్థిక పునరుజ్జీవనం సాధించడం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ఔటర్ రింగ్ రోడ్ వరకు అర్బన్ తెలంగాణగా ఉంటుందని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు సబర్బన్ తెలంగాణ అని.. రీజనల్ రింగ్ రోడ్ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గల ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా పరిగణిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను సీఎం రేవంత్ విడుదల చేశారు. తెలంగాణ డ్రీమ్- 2050 మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ఉండాలని అనుకున్నాం. ఇప్పుడు రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటిస్తున్నాం. జాతి చరిత్రకు అద్దంపట్టేదే రాష్ట్ర చిహ్నం. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది అందులోనే. సూచనలకు అనుగుణంగా నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్‌ను.. టీజీగా మార్చాం. సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలని రేవంత్ అన్నారు. తెలంగాణను 3 జోన్లుగా విభజన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని తెలిపారు. త్వరితగతిన రీజినల్ రింగు రోడ్డు పూర్తిచేస్తామన్నారు. తాలు, తరుగు లేకుండా ధాన్యం కొంటున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొంటున్నాం. రైతుల ఖాతాల్లో రూ.7,500 కోట్లు జమ చేశాం. మూసీ సుందరీకరణ కార్యక్రమాన్ని చేపడతాం. దీనికోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించాం. ప్రజల అవసరాలకు తగినట్లు మెట్రో విస్తరణ జరుగుతుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ నీరు ఇచ్చే ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. డ్రగ్స్, గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం అని వివరించారు. ఈ అంశంలో ఎంతటి వారున్నా వదిలిపెట్టం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10లక్షలకు పెంపును అమలు చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. 30వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. 11,062 పోస్టులతో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చాం. ఈ ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.22,500కోట్లు కేటాయించాం. మండల కేంద్రాల్లో అంతర్జాతీయ మోడల్ స్కూళ్ల నిర్మాణం మా బాధ్యత. స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, రాజకీయ పార్టీల నేతలు. సిఎస్ శాంతి కుమారి, డిజిపి రవిగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల్‌లో అధికారం నిలబెట్టుకున్న బిజెపి




న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం): సిక్కింలో అధికారంలో ఉన్న క్రాంతికారీ మోర్చా మరోమారు అధికారం నిలబెట్టుకునే దిశగా క్లీన్ స్వీప్ అంచున ఉండగా, అరుణాచల్ ప్రదేశ్‌లో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుంది. మధ్యాహ్నంవరకు ఉన్న సమాచారం ప్రకారం.. 60 స్థానాలున్న అరుణాచల్‌లో మెజారిటీ 31 స్థానాలుకాగా బీజేపీ ఇప్పటికే 28 సీట్లలో గెలుపొందింది.19 స్థానాల్లో లీడ్‌లో ఉంది. ఆ పార్టీ అంతకుముందే 10 స్థానాల్లో ఏకగ్రీవంగా గెలుపొందింది. సిక్కింలో ఎస్‌కెఎం ఏడు స్థానాలను గెలుచుకుంది. 24 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. నేషనల్ పీపుల్స్ పార్టీ (ఔఖఖ) అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు స్థానాలు గెలుచుకోగా, మూడు చోట్ల లీడ్ లో ఉంది. స్వతంత్య అభ్యర్థులు 5 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, 2 స్థానాల్లో గెలుపొందారు. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలో ఏప్రిల్ 19న ఓటింగ్ జరిగింది. సిక్కింలో మొత్తం ఓటింగ్ శాతం 79.88 కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లో 82.95 శాతం జరిగింది. సిక్కింలో అధికార ూఐఓ, ప్రతిపక్ష ూఆఈ మధ్య కీలక పోటీ నెలకొంది. అక్కడ పోటీలో ఉన్న 146 మంది అభ్యర్థుల్లో ప్రముఖులు ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్, ఆయన భార్య కృష్ణ కుమారి రాయ్, మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్, మాజీ భారత ఫుట్‌బాల్ క్రీడాకారుడు భైచుంగ్ భూటియా, బీజేపీకి చెందిన నరేంద్ర కుమార్ సుబ్బా ఉన్నారు. ఎస్‌కేఎం, ఎస్‌డీఎఫ్ 32 మంది అభ్యర్థులను నిలబెట్టగా, బీజేపీ 31 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. కాంగ్రెస్ 12 స్థానాల్లో పోటీ చేయగా, సిటిజన్ యాక్షన్ పార్టీ-సిక్కిం 30 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. 2019లో, ప్రేమ్ సింగ్ తమాంగ్ నేతృత్వంలోని ఎస్‌కెఎం 17 సీట్లు గెలుచుకోగా, ఎస్‌డిఎం 15 సీట్లు గెలుచుకుంది. 60 మంది సభ్యుల అరుణాచల్ అసెంబ్లీలో అధికార బీజేపీ, కాంగ్రెస్ మధ్యే కీలక పోరు నెలకొంది. బీజేపీ మొత్తం 60 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టగా, కాంగ్రెస్ 19 స్థానాల్లో మాత్రమే పోటీ చేసింది. నేషనల్ పీపుల్స్ పార్టీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థులను నిలబెట్టాయి. బొమ్‌డిలా, చౌకమ్, హయులియాంగ్, ఇటానగర్, ముక్తో, రోయింగ్, సాగలీ, తాలి, తలిహా, జిరో-హాపోలీ నియోజకవర్గాల్లో ఇతర అభ్యర్థులెవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో బీజేపీ10 స్థానాల్లో ఏకపక్ష విజయం సాధించింది. పోక్లోక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన సిక్కిం మాజీ ముఖ్యమంత్రి సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ నేత పవన్ కుమార్ చామ్లింగ్, సిక్కిం క్రాంతికారి మోర్చా అభ్యర్థి భోజ్ రాజ్ రాయ్ చేతిలో ఓటమి పాలయ్యారు. భోజ్ రాయ్‌కి 8,037 ఓట్లు పోలవ్వగా, చామ్లింగ్‌కు 4,974 ఓట్లు వచ్చాయి. అంటే 3,063 తేడాతో ఓడిపోయారన్నమాట. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. చామ్లింగ్ నామ్‌చేబంగ్ నుంచి కూడా పోటీ చేస్తున్నారు. అక్కడ ఆయన 1,935 ఓట్ల వెనుకంజలో ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు: కలెక్టర్ బి ఎస్ సంతోష్





### పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్ బిఎస్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 2(ప్రభాత ఉదయం) ఆదివారం ఐడిఓసి లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో 2023-2024 విద్య సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి 10 జీపిఏ సాధించిన తొమ్మిది మంది విద్యార్థులను కలెక్టర్ బి. ఎం. సంతోష్ జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో అభినందించారు. పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే చివరి నుంచి రెండో స్థానంలో నిలవడంతో వచ్చే విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తిగా ఉండేలా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎస్ ఎస్ సి లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించినట్లు చెప్పారు. అలాగే 100% ఫలితాలు సాధించిన ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాలను సన్మానించారు. 9 జిపిఏ పైగా సాధించిన 335 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధిత ప్రధానోపాధ్యాయులచే ప్రశంసా పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచేందుకు జిల్లాలో బడి బయటి పిల్లలను బడిలో చేర్పించడమే కాక బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి అధికారులను ఆయా ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటి నుంచే ప్రత్యేక అధికారులుగా నియమించి పర్యవేక్షణ చేయించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా టీచర్స్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకం చేపట్టే వరకు అవసరమైన చోట విద్యావలంటీర్ల ను తీసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.







## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు



జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండా ను ఎగురవేస్తున్న డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్. చిత్రంలో వివిధ విభాగాల అధికారులు

బుద్వేల్, జూన్2(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు రాజేంద్రనగర్ సర్కిల్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ సంస్థలు, కాలనీలు, బస్తీలలో జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని, విద్యా, వైద్యం ఉచితంగా అందించబడాలని కోరుకున్నారు. అవినీతి లేని పాలన జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న వ్యవసాయ అధికారిణి శిరీష తదితరులు



హైదర్ గూడ లో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, తదితరులు



హైదర్ గూడ గాంధీ విగ్రహం వద్ద జెండా ఎగుర వేసిన అత్తాపూర్ కార్పొరేటర్ ఎం. సంగీత గౌరీశంకర్



మైలార్ దేవ్ పల్లి లో జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి



బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ జన్మదినం సందర్భంగా ఆయన చేత కేక్ కట్ చేయిస్తున్న బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సామ ఇంద్రపాల్ రెడ్డి, ముంగి జైపాల్ రెడ్డి తదితరులు

## ఘనంగా మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, జూన్2(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థల వైస్ చైర్మన్ మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ జన్మదిన వేడుకలు ఆదివారం టోలిచౌకిలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ లు కట్ చేయించి సన్మానాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నాయకులు ముంగి జైపాల్ రెడ్డి, సామ రాజ్ పాల్ రెడ్డి లతోపాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఫహీముద్దీన్ ఖురేషీ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నమస్కరిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామిరెడ్డి



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, ఉద్యోగులు



జాతీయ జెండా ఎగురవేస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామిరెడ్డి

బుద్వేల్, జూన్2(ప్రభాత ఉదయం): తెలంగాణా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం లో ఆదివారం ఘనంగా జరిగాయి. మొదట ప్రధాన ద్వారం వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి. రఘురామి రెడ్డి పూలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో అమరవీరుల త్యాగం తో తెలంగాణా ఏర్పాటు అయిందని ఆయన వివరించారు. ఆ త్యాగధనుల స్ఫూర్తి తో అందరమూ తెలంగాణ రాష్ట్రం, వ్యవసాయ రంగ అభివృద్ధికి పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ సీమ , డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ వి అనిత , డాక్టర్ జమునా రాణి, డాక్టర్ వి. సుధా రాణి, డాక్టర్ శ్రీధర్ , శ్రీనివాస్ , డాక్టర్ శ్రావణ్ కుమార్ , డాక్టర్ శివాజీ, డాక్టర్ వన్నోజ్ సుధాకర్ , షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉప్పల్ శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

ఉప్పల్,జూన్ 2 (ప్రభాత ఉదయం):ఉప్పల్ మినీ శిల్పారామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించారు.పేరిణి,ఆంధ్రనాట్యం,కూచిపూడి మసాలాను కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.వాగ్దేవి ఆర్ట్స్ అకాడమీ గురువర్యులు పవన్,సంధ్య ఆధ్వర్యంలో పేరిణి,ఆంధ్రనాట్య అంశాలను కళాకారులూ ప్రదర్శించారు.వినాయక కౌతం, మెలప్రాప్తి,శబ్ద పల్లవి,శృంగ నర్తనం,కుంభ హారతి,జయ జయోస్తు తెలంగాణ,అంశాలను ప్రదర్శించారు.

## తెలంగాణ ప్రజల చిరకాల కోరిక స్వరాష్ట్ర కలను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, జూన్ 2 (ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కోరిక స్వరాష్టకలను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు, కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి డివిజన్ అధ్యక్షులు, నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని త్రివర్ణాన్ని పతకాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఎగురవేసిన తెలంగాణ అమరవీరులకు, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం .ఏ.రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా సీఎం రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రజల అవసరాలు ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన పాలన సాగుతున్నదని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని,రాష్ట్రంలో ప్రజాపాలన దిశగా ముఖ్యమంత్రి, మంత్రులు, నాయకులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు



## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత




మద్దూరు,జూన్2(ప్రభాత ఉదయం)అనుమతులు లేకుండా పిడిఎస్ రైసును నూకలుగా మార్చి ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు లారీ ద్వారా తరలిస్తున్నారని సమాచారం రాగా వెంటనే లారీని , బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా సుమారుగా 155 నూకలతో నిండిన బియ్యం బస్తాలు కలిగిన రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొని పంచనామ ఆధారంగా కేసు నమోదు చేయనైనది .అట్టి లారీ డ్రైవర్ గొల్ల ఓబులేషు, కర్నూలు జిల్లాకు సంబంధించిన లారీలో లోడ్ చేసుకొని పోతున్నాడు. స్థానికంగా ఉండే మహమ్మద్ గౌస్ ఉద్దీన్ బొలెరో వాహనాన్ని నడుపుకుంటూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ రైస్ మిల్లు ఓనర్ అయిన గోపాల్ శెట్టి గ్రామం మద్దూరు ప్రజల వద్ద నుండి రేషన్ బియ్యాన్ని కొని నూకల రూపంలో మార్పించుకొని ప్రభుత్వ అధికారులు పట్టుకోకుండా నూకల బియ్యాన్ని వివిధ రాష్ట్రాలకు అమ్ముతున్నాడు కావున పై ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాన్ని నూకల బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నట్లు మద్దూరు యస్ ఐ రామ్ లాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు పై టాటా సఫారీ కారు బోల్తా



హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై పల్టీ కొట్టిన టాటా సఫారీ కారు





గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలిస్తున్న 108 సిబ్బంది



పల్టీ కొట్టిన కారు ను క్రేన్ సహాయంతో తీస్తున్న సిబ్బంది

బుద్వేల్, జూన్2(ప్రభాత ఉదయం) : హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఆదివారం ఉదయం టాటా సఫారీ కారు పల్టీ కొట్టింది. నగరం నుంచి ఏడుగురు స్నేహితులు శంషాబాద్ లో ఉద్యోగం కోసం గచ్చిబౌలి మీదుగా వెళ్తున్నారు వారు ప్రయాణిస్తున్న వాహనం హిమాయత్ సాగర్ వద్దకు రాగానే వేగంగా ఉన్న కారు డివైడర్ ను ఢీ కొట్టి పక్కనే ఉన్న చెట్లలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు స్వల్ప గాయాలకు గురికాగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు ఫోన్ చేయగా 108 సిబ్బంది వచ్చి వాహనంలో వారిని చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు . గాయపడ్డ వారి వివరాలు తెలియరా లేదు. ఈ విషయమై రాజేంద్రనగర్ పోలీసులను సంప్రదించగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని రాజేంద్రనగర్ ఎస్సై రమేష్ తెలిపారు.

# ఎన్నికల్లో గెలుపోటములు సహజం

**అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం పనిచేస్తాం**
**బస్సు యాత్రతో ప్రజల్లో మళ్లీ కదలిక వచ్చింది**
**ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 105 సీట్లు వస్తాయి**
**ప్రొఫెసర్ జయశంకర్ సార్ లాంటి వారి వల్లనే తెలంగాణ ఉద్యమం**
**ఎదరో పోరాటంలో ముందుకు దూకారు..నాటి పరిస్థితులే పురిగొల్పాయి**
**తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్**



హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం): ఎన్నికల్లో గెలుపోటములు సహజమని.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మనకు మనమే కాదని.. ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పుకోవాలని అన్నారు. కొన్ని క్షణాలు చాలా గొప్పగా ఉంటాయన.. కొన్ని క్షణాలు బాధగా ఉంటాయని చెప్పారు. అవి ఊహించుకుంటే ఇప్పుడు కూడా దుఃఖం వచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని.. ఈ సమయంలో ఆయన్ను స్మరించుకోకుండా ఉండలేమని అన్నారు. 25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఈ గులాబీ జెండాది అని కేసీఆర్ అన్నారు. 'బీఆర్ఎస్ మహావృక్షం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. ఆ తర్వాత నేను బస్సు యాత్ర మొదలు పెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. మోకాళ్ల ఎత్తు కూడా లేనోళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఖతం అయితది అంటున్నారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. రైతు బంధు ఊరికనే ఇవ్వలేదు. స్థిరీకరణ కోసం ఇచ్చాం. చేప పిల్లలు, గొర్రెలు ఇస్తుంటే కూడా అవమానించారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేశాం. ఎన్ని చేసినా కొంత విష గాలి వస్తుంది. ఆ గాలికి జనం కొంత అటు వైపు మొగ్గుచూపారు. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్రలో పని చేయాలి. కరెంట్ విషయంలో ప్రభుత్వం తీరు బాధాకరం. రైతులకు విత్తనాలు గత పదేళ్లలో సక్రమంగా ఇచ్చాం. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో లైన్లో నిల్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ కు 105 అసెంబ్లీ సీట్లు వస్తాయ్. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గెలిచాం. నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి విజయం ఖరారైంది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చినా ఇబ్బంది లేదు. నూతన ఉద్యమ పంథా అవివాహకరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజల పరిరక్షణెళి ధ్యేయంగా పనిచేద్దాం.' అని కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. '1999లో అంతకు ముందు కాలంలో తెలంగాణ అనుభవించిన బాధ ఊహించుకుంటే ఇప్పుడు దుఃఖం వచ్చే పరిస్థితి ఉంది. యావత్ తెలంగాణ కరువులు, వలసలు, కరెంట్ కోతలు, ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆకలి చావులకు నెలవుగా ఉండేది. సరైన వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు. 1999లోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుంది.' అని కెసిఆర్ పేర్కొన్నారు. మన భాష మాట్లాడుతుంటే నవ్వుతారో ఏమో అనుకునే స్థాయి ఆనాడు ఉండేదని కేసీఆర్ అన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్ని పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని.. ఇక్కడి భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందర హేళన చేశారని గుర్తు చేశారు. 'వలసలు పోతుంటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు కనీసం ఆపలేదు. స్ట్రీట్ ఫైట్ కాదు స్టేట్స్ ÷ట్ అయితే చేస్తా అని వచ్చా. మళ్లీ ఉద్యమం నేను మొదలుపెట్టాను. అనేక పోరాటాల తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. పాతాళంలో ఉన్న తెలంగాణను పైకి తీసుకొచ్చాం. పాటతోనే మొత్తం తెలంగాణ చరిత్ర తెలిసేది. చరణంలోనే మొత్తం తెలవాలి. అందుకే తెలంగాణ పాటతో పుట్టింది.' అని అన్నారు.తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్‌ను ఆజన్మ తెలంగాణవాదిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీర్తించారు. జయశంకర్ సార్ తెలంగాణ గురించి చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. ఆ రోజుల్లో తెలంగాణ గురించి మాట్లాడుడే కష్టంగా ఉండెనని, నాటి శాసనసభ స్పీకర్ యనమల రామకృష్ణుడు తెలంగాణ అనే పదం ఉపయోగించవద్దని చెప్పారని, వెనుకబడిన ప్రాంతం అనాలని శాసనసభముఖంగా వ్యాఖ్యానించారని కేసీఆర్ గుర్తుచేశారు. జయశంకర్ సార్ గురించి ఇంకా చాలా విషయాలు చెప్పారు.'ఆనాడు నా సలహాదారుగా, సహచరుడిగా రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి మాన్యులు ప్రొఫెసర్ జయశంకర్ సార్. అయన అన్ని సందర్భాల్లో నాతోపాటు ఉండేవారు. ఆయన చాలా గొప్పవారు. కఠోరమైన సిద్ధాంతాలను నమ్మే పెద్దలు కూడా ఒక సందర్భం వచ్చిందంటే దాన్ని పక్కనపెట్టి కొన్ని పనులు చేస్తారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి గొప్పతనం ఏమిటంటే ఆయన ఆజన్మ తెలంగాణ వాది. 14, 15 ఏళ్లు నేను ఆయనతో కలిసి పనిచేసిన. ఆనేక సందర్భాల్లో ఆయన తెలంగాణ వ్యథల గురించి చెప్పేవారు. ఈ సందర్భంలో ఆయనను స్మరించుకోకుండా నేను ఉండలేను. అలాంటి మనుషులు ప్రపంచంలో అరుదుగా ఉంటారు' అని కేసీఆర్ అన్నారు. మీ ప్రస్థానం ఎలా మొదలైంది సార్ అని జయశంకర్ సార్‌ను అడిగితే.. ఆంధ్రావాళ్లు చేసిన హేళనల గురించి చెప్పారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో తన బాల్యంలో వరంగల్‌లోని మర్కజి స్కూల్‌లో జరిగిన సంఘటన గురించి చెప్పారు. నాడు ఆ స్కూల్‌లో ఆయన విద్యార్థి. ఆ పాఠశాలకు ఆంధ్రా ప్రాంతం నుంచి అయ్యదేవర కాళేశ్వర్‌రావు లాంటి వాళ్లు వచ్చి తెలంగాణను ఎగతాళి చేసేవారు. తెలంగాణ వాళ్లను ఆంధ్రాతో విలీనానికి మానసికంగా సిద్ధం చేసే ప్రయత్నాలు జరిగాయన్నారు. అలాంటి ప్రయత్నంలో భాగంగానే ఒకసారి అయ్యదేవర కాళేశ్వర్‌రావు మర్కజి స్కూల్‌కు వచ్చి తెలంగాణ భాష గురించి అవమానకరంగా మాట్లాడారని, దాంతో తోటి విద్యార్థులతో కలిసి తాము జై తెలంగాణ నినాదాలు చేశామని, అతనిపై రాళ్లు విసిరామని చెప్పారు. అప్పుడు తమపై లాఠీచార్జి చేశారని తెలిపారు. అదే తెలంగాణ ప్రాంతంలో జరిగిన తొలి లాఠీ చార్జి' అని కేసీఆర్ చెప్పారు. ఆ సంఘటనతో ఆయన తెలంగాణ అస్థిత్వం కోల్పోవద్దని, తెలంగాణ తెలంగాణగనే ఉండాలని నిర్ణయించుకుని పోరాట పంథా ఎంచుకున్నారు. నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి పిలిచి బెదిరించినా జయశంకర్ సార్ బెదరలేదు. పోరాట పంథాను వీడలేదు. అలా అనేక సందర్భాల్లో ఆయన బెదిరింపులను ఎదుర్కొన్నారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటాన్ని అణచడం కోసం నాటి ప్రభుత్వాలు చేసిన ఘోరాలు అన్నింటికి ఆయన సాక్షి. 1969 ఉద్యమంలో కూడా చాలా మంది పెద్దలు పోరాటం చేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన విజయసింహారెడ్డి తండ్రి కృష్ణారెడ్డి పోరాటంలో అగ్రభాగాన ఉండేవారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి 1969లో ఇక్కడి పాలిటెక్నిక్ కాలేజీలో ఇంజినీరింగ్ విద్యార్థిగా ఉంటూ అనేకసార్లు లాఠీ దెబ్బలు తిని, జైలుకు వెళ్లారు. ఇలా అనేక మంది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడింద్రు. వాళ్లందరికి మనం తలెత్తి మొక్కాల్సిందే' అని కేసీఆర్ అన్నారు.




# హైదరాబాద్‌ను కమ్మిన కారుమేఘం

**ఉరుములతో పలు ప్రాంతాల్లో తొలకరి**

హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం): హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారింది. అప్పటి వరకు ఎండతో మండిపోయిన నగరంలో వాతావరణం చల్లబడింది. మేఘావృతమైన వర్ష సూచన కనిపిస్తోంది. ఉరుములు మెరుపులతో పలు చోట్ల వర్షం పడింది. భాగ్యనగరాన్ని కారుమబ్బులు కమ్మేశాయి. నల్లటి దట్టమైన మేఘాలు నగర వ్యాప్తంగా ముసురుకున్నాయి. ఈ నేపథ్యంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన చేసింది. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది. ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, ఆయా విభాగాల సిబ్బంది క్షేత్రస్థాయిలో అలర్ట్‌గా ఉన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలకుండగా, రోడ్లపై నీళ్లు నిలిచిపోకుండా.. చెట్లు, హోర్డింగ్స్ కూలిపోతే వెంటనే తొలగించేలా అధికారులు సమాయత్తం అయ్యారు. మరోవైపు టోల్ ఫ్రీ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు. ప్రజలు తమ తమ ప్రాంతాల్లో ఏమైనా సమస్యలుంటే వెంటనే ఈ నెంబర్లకు కాల్ చేసి సమాచారం తెలియజేయాల్సిందిగా అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల్లోనూ భారీ వర్షం కురుస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో తొలకరి పలకరించింది. బజార్ హత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ తదితర మండలాల్లో వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లాలో ఒక్క సారిగా వాతావరణం మారింది. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. మందమర్రి, ధర్మపురి, కమలాపూర్, కరీంనగర్, చెన్నూరు, పెద్దపల్లి, సిర్పూర్, కాగజ్‌నగర్, షాద్‌నగర్, మోత్కూరు, వలిగొండ, భువనగిరి సహా హైదరాబాద్‌లోని ఉప్పల్, రామంతాపూర్, చిలుకానగర్, బోడుప్పల్, పిర్జాదీగూడ, మేడిపల్లిలో భారీ వర్షకురుస్తోంది.

# ఎపిలో ఎన్‌డిఎ కూటమిదే విజయం

**ఎగ్జిట్ పోల్స్‌కన్నా ముందే గెలుపు ఖాయం**
**కౌంటింగ్ సందర్భంగా ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి**
**వైకాపా అల్లర్లు సృష్టించే అవకాశం ఉంది**
**కూటమి నేతల టెలీ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు**



అమరావతి, జూన్ 2 (ప్రభాత ఉదయం): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ విజయం తథ్యమని కూటమి అగ్రనేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈసారి జరిగిన ఎన్నికలకు ఎగ్జిట్ పోల్స్ కూడా అవసరం లేదని, తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెదేపా అధినేత చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు కూటమి తరపున పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులతో అగ్రనేతలు చంద్రబాబు, అరుణ్ సింగ్, పురందేశ్వరి, నాదెండ్ల మనోహర్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల అభ్యర్థులతో టీడీపీ అధినేత చంద్రబాబు, రాష్ట్ర బీజేపీ ఇన్‌ఛార్జ్ అరుణ్ సింగ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పీఏసీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల్లో కూటమికి 53శాతం, వైసీపీకి 41శాతం ఓట్లు పోలయ్యాయని తరుణ్ సింగ్ చెప్పారు. ఈ మేరకు తమ వద్ద స్పష్టమైన లెక్కలు ఉన్నాయన్నారు. కౌంటింగ్ రోజు, తర్వాత వైసీపీ మూకలు అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తు న్నారని, అందరూ అప్రమత్తంగా ఉండాలని పురందేశ్వరి వారికి సూచించారు. కౌంటింగ్‌లో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, పోలింగ్ రోజు ఇచ్చిన ఫార్మ్ 17–అను ఏజెంట్లు అందరూ కౌంటింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. మూడు పక్షాల ఏజెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎవరు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని, పోటీ చేసిన అభ్యర్థులు కేంద్రాలకు తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కించే అంశంలో అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థులకు చంద్రబాబు సూచించారు. ఇటీవల పోస్టల్ బ్యాలెట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అందరూ జాగ్రత్తగా చూడాలన్నారు. అందరూ రాజ్యాంగ, చట్టబద్ధంగా వ్యవహరించాలని ప్రత్యర్థులు రెచ్చగొట్టినా సమన్వయంతో ఉండాలన్నారు. కూటమి తిరుగులేని విజయం సాధించబోతోందని.. ఎన్నికల్లో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు మంచి సమన్వయంతో పనిచేశారని చంద్రబాబు పేర్కొన్నారు. కౌంటింగ్ రోజున అల్లర్లకు పాల్పడేందుకు వైసీపీ ప్రణాళికలు రచిస్తోందని ఆయన ఆరోపించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ వైసీపీ కొర్రీలు వేయాలని చూసిందన్నారు. డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు రావాలన్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూటమి విజయం వైపే మొగ్గు చూపించాయని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. తమ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిని ఇప్పటికే అధికార పార్టీ మొదలు పెట్టిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్‌పై ఈసీ ఇచ్చిన ఆదేశాలపైనా కోర్టుకు వెళ్లి హంగామా చేయాలని చూశారన్నారు. కౌంటింగ్ రోజు కూడా అనేక అక్రమాలు, దాడులకు తెగబడే అవకాశం ఉందన్నారు. అందువల్ల కూటమి ఏజెంట్లు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి సమయానికి చేరుకోవాలన్నారు. అధికారులు నిబంధనలు పాటించేలా కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు పని చేయాలన్నారు. ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల నుంచి తీసుకొచ్చే సమయంలో అప్రమత్తంగా వ్యహరించాలని చంద్రబాబు సూచించారు. ప్రతి అభ్యర్థి లీగల్ టీంను అందుబాటులో ఉంచుకోవాలని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అభ్యర్థి ఎవరైనా ఓట్లు బదిలీ కావాలన్న ఉద్దేశ్యంతో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. ఏపీలో ఎన్డీయేకు 21 వరకు ఎంపీ సీట్లు వచ్చే అవకాశం ఉందని బీజేపీ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ అన్నారు. రాష్ట్రంలోనూ 53 శాతం ఓట్లతో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. లెక్కింపులో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్ అడగాలని బీజేపీ ఏపీ చీఫ్ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఓటమి భయంతో ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన వైసీపీ .. కౌంటింగ్ సమయంలో కూడా ఘర్షణకు దిగే అవకాశం ఉందన్నారు.



## ఫలితాల తరవాత
# బిఆర్ఎస్ ఖాళీ

**ఆ పార్టీలో ఒక్కరు కూడా మిగలరు**
**మంత్రి పదవి రాకనే కెసిఆర్ తెలంగాణ ఉద్యమం**
**సోనియాను పొగిడిని నోటితోనే తిడుతున్నారు**
**ఫోన్‌ట్యాపింగ్‌లో ప్రభాకర్ రావు కీలకం**
**ఆయన రాకుండా అడ్డుకుంటున్న కెసిఆర్**
**మంత్రి కోమటిరెడ్డి సంచనల విషయాలు వెల్లడి**

హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు తర్వాత భారాసలో ఎవరూ ఉండరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే అప్పట్లో తెలంగాణ ఉద్యమం చేపట్టారని, అమాయకులను రెచ్చగొట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో భోజనం చేయాలంటే రూ.లక్ష వసూలు చేసేవారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలంతా సోనియాగాంధీకి రుణపడి ఉండాలని చెప్పిన కేసీఆర్.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఆమె కాళ్లు మొక్కారని గుర్తు చేశారు. ' అధికారంలోకి వచ్చాక కేసీఆర్.. చేపలు, గొర్రెల పంపిణీ పేరిట రూ.వేల కోట్లు తిన్నారు. ప్రపంచంలో వింత అని చెప్పిన మేడిగడ్డ మూడేళ్లలో కూలిపోయింది. మేడిగడ్డకు మరమ్మతులు చేసినా గ్యారంటీలేదని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. భారాస చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. వందల ఎకరాలు ఉన్నవారికి కూడా రైతుబంధు వేశారు. 70 వేల మంది టీచర్లు రిటైర్ అయినా డీఎస్సీ నిర్వహించలేదు' అని కోమటిరెడ్డి విమర్శించారు. కానీ తాము అలా కాకుండా పంద్రాగస్టుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయబోతున్నామని పునరుద్ఘాటించారు. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిబయటపెట్టారు. ఈ కేసు విషయంలో అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో మాజీ మంత్రి హరీష్‌రావు దొంగచాటుగా గత సీఎండీ ప్రభాకర్ రావును అమెరికా వెళ్లి కలిసి వచ్చారని ఆరోపించారు. మే 26న ఎమిరేట్స్ విమానంలో హరీష్‌రావును కేసీఆర్ అమెరికా పంపారని విమర్శించారు. గత సీఎండీ ప్రభాకర్‌కి ఎప్పుడు ఫోన్ చేసినా హాస్పిటల్లో ఉన్నానని చెప్పేవాడన్నారు. అసెంబ్లీకి వచ్చే మొహం కేసీఆర్‌కి లేదన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలవలేదని ప్రమాణం చేయడానికి హరీష్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరికి చెప్పకుండా అమెరికా వెళ్లాల్సిన అవసరం హరీష్‌రావుకి ఏమొచ్చిందని నిలదీశారు. ఎన్ని రోజులైనా కేసీఆర్‌ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభాకర్ రావును వెంటనే వచ్చి పోలీసులకు లొంగిపోవాలని కేసీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కూడా తన తప్పు ఒప్పుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన ప్రభాకర్ రావును కలవడానికే హరీష్ అమెరికా వెళ్లారని ఆరోపణలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి నివాసంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.... ప్రభాకర్ రావు ఇండియాకు రాకుండా ఆపేందుకే హరీష్ అమెరికా వెళ్లారన్నారు. ట్యాపింగ్ చేస్తూ భార్యాభర్తల ఫోన్లు కూడా విన్నారని... ప్రభాకర్ రావు అప్రూవర్‌గా మారితే ఇబ్బంది అవుతుందని కేసీఆర్ భయపడు తున్నారన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలపై ప్రేమ లేదని చెప్పారు. తెలంగాణ జిన్నా లాగా కేసీఆర్ మారారని ఎద్దేవా చేశారు. జిన్నా కూడా ఒకరోజు ముందే స్వాతంత్ర్య దినోత్సవాన్ని చేసుకునే వారని సెటైర్లు గుప్పించారు. కేసీఆర్ కూడా ఒకరోజు ముందే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం చేసుకున్నారని విమర్శించారు. రాక్షస పాలన పోయిందని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. మంత్రి పదవి రానందుకే కేసీఆర్ తెలంగాణ వాదం ఎత్తుకున్నారని దెప్పిపొడిచారు. ఉద్యమంలో కేసీఆర్ కోట్ల రూపాయలు వసూలు చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ రాజీనామాలు చేసింది కలెక్షన్ల కోసమేనని విమర్శించారు. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని కేసీఆర్ అసెంబ్లీలో చెప్పలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని అన్నారు. జగన్ చేసిన మోసంతో కేసీఆర్ తెలంగాణను ఎండబెట్టారని ఆరోపణలు చేశారు. వరి వేస్తే ఉరే అని రైతులకు చెప్పి కేసీఆర్ మాత్రం వరి వేసుకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.



# ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ రాలేదు

**అన్ని పార్టీలు..ప్రజల పోరాటంతో సాకారం**
**బిజెపి కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది**
**ఆవిర్భావ దినోత్సవంలో ఎంపి లక్ష్మణ్**

హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం): తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది ప్రాణాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బలి తీసుకుందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి భాజపా మద్దతు తెలిపి పోరాటం చేసిందన్నారు. ఏ ఒక్కరితోనే తెలంగాణ ఏర్పాడలేదన్నారు. అన్ని పార్టీలు, ప్రజలు ముందుండి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు బిజెపి బేషరతుగా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర బిల్లుకు మద్దతు ఇస్తామని అప్పట్లో రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ పార్లమెంటు ఉభయ సభల్లో తెలంగాణ కోసం గళమెత్తారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రను వక్రీకరిస్తున్నారు. 1200 మంది బలిదానాల మీద తెలంగాణ ఏర్పడింది. ఉద్యమ సమయంలో సోనియా గాంధీని రేవంత్ రెడ్డి బలిదేవత అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక బలిదేవతను ఎలా ఆరాధిస్తున్నారు? కేసీఆర్ ప్రభుత్వం కవులు, కళాకారులు, ఉద్యమకారులను విస్మరించింది. రేవంత్ రెడ్డి రాజకీయ వివాదాలు సృష్టించి కాలం గడుపుతున్నారు. తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్‌ను విస్మరిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెప్పడం సరికాదన్నారు. సకల జనులు పోరాటం చేసి సాధించుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అమలు చేయకపోవడం వల్లే కేసీఆర్‌ను గద్దె దించారు. ఆయన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని లక్ష్మణ్ ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని భాజపా ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. భారాస బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందన్నారు. అవినీతితో రాజ్యమేలుతూ తెలంగాణను ఆ పార్టీ పెద్దలకు ఏటీఎంగా మార్చారని ఆరోపించారు. 6 గ్యారంటీలు సహా ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని తెలిపారు. ఏ వర్గం ప్రజలను కదిలించినా ఆశాంతి, ఆగ్రహమే కనిపిస్తోందని చెప్పారు. ఉద్యమ ఆకాంక్షల అమలుకు మరో పోరుకు భాజపా సిద్ధమని బండి సంజయ్ తెలిపారు.

# పనికి మాలిన చర్చలతో మనసు పాడుచేసుకోవద్దు

## ఎగ్జిట్‌పోల్ ఫలితాలకు వ్యతిరేక చర్చలపై పికె సలహా

న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం): కొందరు చేపట్టే అనవసర రాజకీయ చర్చలు వింటూ సమయం వృథా చేసుకోవద్దని ప్రశాంత్ కిశోర్ ప్రజలకు సలహా ఇచ్చారు. పలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు తన అంచనాలకు అనుకూలంగా వెలువడిన తర్వాత ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తొలిసారి స్పందించారు. ఈసారి ఎప్పుడైనా ఎన్నికలు.. రాజకీయాలపై చర్చలు జరుగుతుంటే బూటకపు జర్నలిస్టులు, నోరేసుకుపడే రాజకీయ నాయకులు, స్వయం ప్రకటిత సోషల్ మీడియా మేధావుల పనికిమాలిన చర్చలు, విశ్లేషణలపై మీ సమయం వృథా చేసుకోవద్దని ప్రజలకు పీకే సలహా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 300కు పైగా సీట్లు సాధిస్తుందని ప్రశాంత్ కిశోర్ మొదటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల కూడా ఆయన చేసిన ఎక్స్ పోస్టులో తన అంచనాల్లో ఎలాంటి మార్పు ఉండదనే ఉద్దేశం కనిపించింది. కానీ, కొన్నాళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో.. ప్రశాంత్ కిశోర్ గతంలో చేసిన అంచనాలు తలకిందులైన విషయాన్ని ప్రస్తావించారు. ఆ క్రమంలోనే జర్నలిస్టుకు, కిశోర్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయన ప్రత్యర్థులను సవాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. నిరాశలో కూరుకుపోయిన వారికి ఒక సలహా ఇచ్చారు. 'జూన్ 4న మీ గొంతు తడారిపోకుండా నీళ్లు దగ్గర పెట్టుకోండి' అని ఎద్దేవా చేశారు. 2021లో వెస్ట్ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ మెజార్టీ సాధిస్తుందని ఆయన వేసిన అంచనా నిజమైందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా వైకాపా ప్రభుత్వానికి ఎన్నికల ఫలితాలు షాక్ ఇస్తాయని ఆయన జోస్యం చెప్పిన విషయం తెలిసిందే. ఇక్కడ ఎన్‌డీఏ కూటమి భారీగా సీట్లను సాధిస్తుందని పేర్కొన్నారు. ఇక దేశ వ్యాప్తంగా తూర్పు, దక్షిణ భారతంలోనూ భాజపా సీట్లు, ఓట్లశాతం పరంగా గణనీయమైన పురోగతి కనబరుస్తుందని తెలిపారు. భాజపాను అడ్డుకునేందుకు ప్రతిపక్షానికి అవకాశాలు ఉండేవని.. కానీ, బద్ధకం, తప్పుడు వ్యూహాలతో వాటిని కాలదన్నుకుందని విశ్లేషించారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.